క్లుప్తంగా

క్రీడా పోటీల పరిశీలన



అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేస్తున్న జేసీ మయూర్ అశోక్

బొండపల్లి: 'ఆడుదాం–ఆంధ్రా' టోర్నమెంట్‌లో భాగంగా మండల కేంద్రంలో 17 సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను జేసీ మయూర్ అశోక్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్టర్ చేసుకున్న క్రీడాకారులంతా పోటీల్లో పాల్గొనేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు.ఆయన వెంట తహసీల్దార్ డి.జి.ఎం.ఎస్.ప్రసాదరావు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, ఈఓపీఆర్డీ సుగుణాకరరావు తదితరులు ఉన్నారు.

ఎంఈఓకు సన్మానం



ఎంఈఓ సత్యనారాయణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

శృంగవరపుకోట: మండల విద్యాశాఖాధికారిగా పనిచేసి మక్కువ మండలానికి బదిలీ అయిన పెంట సత్యనారాయణను మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రస్తుత ఎంఈఓ బి.నర్సింగరావు అధ్యక్షతన గురువారం సన్మానించారు. పలు పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంఈఓ సత్యనారాయణ సేవలను కొనియాడారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి



ఎమ్మెల్యే అప్పలనరసయ్యను సత్కరిస్తున్న జగదీశ్వరరావు, నాయకులు

బొండపల్లి: గ్రామస్థాయిలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి నాయకులు అంతా కృషి చేయాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సూచించారు. పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులైన బోడసింగి జగదీశ్వరరావు, మండల నాయకులు ఎమ్మెల్యే అప్పలనరసయ్యను స్థానిక క్యాంపు ఆఫీస్‌లో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభూజీరాజు, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు పాల్గొన్నారు.

కుట్టు మెషిన్లు, గ్రైండర్ల పంపిణీ



మహిళలకు కుట్టు మెషిన్లు, గ్రైండర్లు పంపిణీ చేస్తున్న సత్యనారాయణ,తదితరులు

గజపతినగరం: విశాఖపట్నానికి చెందిన శ్రీశక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వశక్తి పథకంలో భాగంగా మండలంలోని ఆరుగురు మహిళలకు కుట్టు మెషిన్లు, గ్రైండర్లను స్థానిక స్వాతి ఫంక్షన్ హాల్‌లో గురువారం పంపిణీ చేశారు. శ్రీశక్తి ట్రస్ట్ అధ్యక్షుడు కాకరపర్తి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళ లు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో కుట్టు మెషిన్లు, గ్రైండర్లను పంపిణీ చేశామని చెప్పారు. నిరుపేదలకు తమ ట్రస్టు అండగా ఉంటుందన్నారు. స్థానిక సీనియర్ న్యాయవాది యు. రమేష్, వైద్యుడు అజయ్‌కుమార్, శ్రీశక్తి ట్రస్ట్ జిల్లా కో–ఆర్డినేటర్ ఏ.గౌరీ శంకర్, మండల కో–ఆర్డినేటర్ భారతీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోండి



సమావేశమైన బీజేపీ నేతలు

జామి: చేతి వృత్తుల వారి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టిందని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమంచి సుబ్బారావు సూచించారు. మండలంలోని విజినిగిరి గ్రామంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేవర ఈశ్వరరావు, గజపతినగరం నియోజకవర్గ కో–కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ అధ్యక్షతన గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో పార్టీ తరఫున పోలింగ్‌బూత్ కమిటీల నియామకం పూర్తిచేయాలని అన్నారు. పార్టీ బలోపేతానికి అంతా కృషి చేయాలని కోరారు. బీజేపీ జామి మండల అధ్యక్షుడు చలపరెడ్డి వెంకట్, మండల యువమోర్చా నాయకుడు శిగడం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా.. క్రీడా సందడి



జామి: వెన్నె గ్రామంలో కబడ్డీ పోటీలు

'ఆడుదాం– ఆంధ్రా' పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడా పోటీలతో ఊరూరా సందడి వాతావరణం నెలకొంది. సచివాలయాల స్థాయిలో ఆటల పోటీలు మూడో రోజు గురువారం ఉల్లాసంగా..ఉత్సాహంగా సాగాయి. యువకులు, విద్యార్థులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుందని పోటీలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిని ప్రోత్సహించేందుకు సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి 'ఆడుదాం– ఆంధ్రా' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాపోటీలకు శ్రీకారం చుట్టారన్నారు.

– వేపాడ/ జామి/చీపురుపల్లిరూరల్ (గరివిడి)/ గంట్యాడ/ గుర్ల/ కొత్తవలస/లక్కవరపుకోట



కొత్తవలస: నిమ్మలపాలెం సచివాలయం పరిధిలో క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన దత్తి జట్టు



గుర్ల: కెల్లలో క్రీడకారులతో కలిసి కబడ్డీ ఆడుతున్న సూర్యనారాయణరాజు



జామి: జె.డి.వలసలో పోటీలను తిలకిస్తున్న జెడ్పీటీసీ సరయు, నాయకులు



జామి: ఎ.ఆర్.పేటలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచ్ సూరిబాబు



వేపాడ: ఆతవలో షటిల్ ఆడుతున్న క్రీడాకారులు



కొత్తవలస: సంతపాలెం సచివాలయం పరిధిలో కబడ్డీ ఆడుతున్న మహిళలు



కొత్తవలస: వియ్యంపేటలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ గోపమ్మ



లక్కవరపుకోట: ఎల్.కోటలో క్రీడాకారులకు షటిల్ బ్యాడ్మింటన్ కిట్ అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు



చీపురుపల్లిరూరల్(గరివిడి): కోనూరు సచివాలయం పరిధిలో కబడ్డీ పోటీలో విజేతగా నిలిచిన అర్తమూరు జట్టు



చీపురుపల్లిరూరల్(గరివిడి): కొండపాలెం సచివాలయం-3 పరిధిలో క్రికెట్ విజేతగా నిలిచిన కొండపాలెం జట్టు



గంట్యాడ: పెదవేమలిలో షటిల్ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ పాపునాయుడు

వైభవంగా అన్నకూటోత్సవం

వేపాడ: ధనుర్మాస పూజల్లో భాగంగా స్థానిక శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రాపర్తి చిరంజీవి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం అన్నకూటోత్సవం వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రసాదాలు, స్వీట్లు, పండ్లు స్వామి వారికి నివేదించారు. అనంతరం స్వామివారికి అష్టోత్తర శత నామావళి, గద్యం, నక్షత్ర హారతి, కర్పూర హారతి, విశేష పూజలు నిర్వహించారు. ఎస్.కోట, వేపాడ మండలాల భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

స్వామివారికి తిరుప్పావడ సేవ



జామి మండలం పుష్పగిరిలో స్వామివారికి చిత్రాన్న నివేదన



వేపాడ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నకూటోత్సంలో పాల్గొన్న భక్తులు

జామి: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అన్నంరాజుపేట పంచాయతీ పుష్పగిరి గ్రామంలోని పురాతన వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి వారికి గురు వారం తిరుప్పావడ సేవ నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు ఫణిహారం సీతారామచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి 108 కిలోల చిత్రాన్నం ను నైవేద్యంగా నివేదిం చి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఆలయ ప్రాంగణంలో గోదాదేవి అమ్మవారి పల్లకిసేవ నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

క్రీడాకారులకు అభినందన



అథ్లెట్స్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట: రాష్ట్రస్థాయి 43వ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ పోటీల్లో పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు బొడ్డవర గ్రామంలోని తన నివాసంలో గురువారం అభినందించారు. ఈనెల 24, 25వ తేదీల్లో ప్రకాశం జిల్లా రామాయపట్నంలో రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో జిల్లా నుంచి 13 మంది అథ్లెట్స్‌లో పాల్గొని సత్తా చాటారు. వీరు 21 బంగారు, 15 రజతం, 6 కాంస్య పతకాలు సాధించారు. రఘురాజు మాట్లాడుతూ భవిష్యత్‌లో జిల్లాకు మరిన్ని పతకాలు సాధించి పెట్టాలని, యువతకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.కృష్ణ, సీనియర్‌క్రీడాకారులు ఆల్తి త్రినాథరావు, మజ్జి శంకరరావు, షటిల్ కోచ్ పి.శ్రీరాములు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జామి: మండలంలో అలమండ–జామి 11 కేవీ ఫీడర్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ దేముడుబాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫీడర్‌లో మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో అలమండ సంత, లొట్లపల్లి, గొడికొమ్ము, జె.డి.వలస, ఆర్.బి.పురం, కిర్ల గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటనరసమ్మ

చీపురుపల్లి: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మండలం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతీ సచివాలయంలో పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. మండలంలో ఇంకా అంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించాలని సూచించారు. నిమ్మలవలస ఎంపీటీసీ అధికారుల శ్రీనుబాబు మాట్లాడుతూ మూడు నెలలుగా తమ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్ లేరని, తక్షణమే ఎనర్జీ అసిస్టెంట్‌ను నియమించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దనరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ గిరిబాల పాల్గొన్నారు.

మునగ, పండ్లతోటల సాగుకు ప్రోత్సాహం



ఉపాధి సిబ్బందితో సమావేశమైన ఏపీడీ శారదాదేవి

కొత్తవలస: ఉపాధి హామీ పథకంలో భాగంగా మునగ, పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, రైతులకు అవగాహన కల్పించాలని ఆ పథకం ఏపీడీ ఎస్.శారదాదేవి ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏపీడీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రధానంగా మునగ సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈపంట ఏడాది కాలంలోనే చేతికి వచ్చి మంచి ఆదాయం వస్తుందన్నారు. అలాగే వివిధ రకాల పండ్ల తోటల సాగుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అమృతసరోవర్ పథకంలో భాగంగా ప్రభుత్వ భూముల్లో కొత్తగా చెరువుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. మండలానికి కనీసం 10 చెరువులను తవ్వే అవకాశం ఉందని చెప్పారు. ఏపీఓ జనార్దనరావు పాల్గొన్నారు.

టీడీపీని ప్రజలు నమ్మే స్థితిలో లేరు

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



ఏ)దత్తిలో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: టీడీపీని, చంద్రబాబును...వారు ఇచ్చే హామీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు.మండలంలోని టి.భూర్జవలస గ్రామంలో రూ.21 లక్షలతో నిర్మించిన వెల్త్ వెల్‌సెస్ సెంటర్ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అదే గ్రామంలో ఎంపీ నిధులు రూ.10 లక్షలతో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే దత్తి గ్రామంలో సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హులకు పథకాలు ఇంటి వద్దకే అందుతున్నాయని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి లబ్ధి చేకూరుతోందన్నారు. ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీను, సర్పంచ్ వరహాలమ్మ, ఎంపీటీసీలు మంత్రి అప్పలనాయుడు, గెద్ద మంగ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, నాయకులు బోడసింగి సత్తిబాబు, ఇనుముల ఈశ్వరరావు, ఆల్తి సంతోష్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పగటివేషగాళ్లు వస్తారు... జాగ్రత్త

- టీడీపీ నాయకుల మాటలు నమ్మొద్దు
- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో విద్యాశాఖ మంత్రి బొత్స, ఎంపీ బెల్లాన, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, చిత్రంలో ఎంపీ బెల్లాన, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి.



సభలో మాట్లాడుతున్న మంత్రి బొత్స

చీపురుపల్లిరూరల్: ఇన్నాళ్లు గ్రామాల్లో కనిపించని టీడీపీ నాయకులు ఎన్నికలు సమీపిస్తుండడంతో పగటి వేషగాళ్ల మాదిరిగా ఊళ్లలోకి వస్తున్నారని, తాము అధికారంలోకి వస్తే ఏదో చేసేస్తా మని మాయమాటలు చెప్పి ఆశపెడతారని, వారితో జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ప్రజలకు హితవు పలికారు. మండలంలోని రామలింగాపురం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్, గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్ నెస్ సెంటర్, పీఏసీఎస్ భవనాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభ లో మంత్రి బొత్స మాట్లాడుతూ టీడీపీ వారి మాటలు నమ్మితే గతంలో ఎలాగైతే ప్రజలు మోసపోయారో మళ్లీ అలాగే మోసపోతారని అన్నారు. రాష్ట్రం అప్పుల పాలైపోయిందని అంటున్న టీడీపీ నేతలు, వారు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులతో ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించా రు. చంద్రబాబునాయుడు నుంచి టీడీపీ నాయకులు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు దోచుకుతిన్నా రని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అప్పును పేదవాడి సంక్షేమం ,పేద విద్యార్థులు చదువులు, పేదల జీవనప్రమాణస్థాయి పెంచడం కోసమే వినియోగించామని, ప్రతీ పైసాకు లెక్క ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబునాయుడుకు మధ్య ఉన్న తేడా ఇదే అని అన్నారు.

దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా...

దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఊళ్లలోనే ప్రభుత్వ సేవలన్నీ అందిస్తున్నామని మంత్రి బొత్స అన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రామలింగాపురం గ్రామ ప్రజల ఖాతాల్లోనే వివిధ పథకాల రూపంలో రూ.20 కోట్లు జమ చేశామన్నారు. గ్రామంలో రూ.2.93 కోట్లతో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్‌సెంటర్, పీఏసీ ఎస్ భవనాలను నిర్మించామని, సుమారు రూ.3 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశామని చెప్పారు. రామలింగాపురం,పుర్రేయవలస గ్రామాలకు ఎత్తిపోతల పథకం కావాలని స్థానిక నాయకులు కోరా రని, అంచనా విలువ వేసి, సాధ్యాసాధ్యాల మేరకు పథకం ఏర్పాటుకు ఆలోచన చేస్తామన్నారు. జనవరి 1 నుంచి సామాజిక పింఛన్ రూ.3 వేలు అందిస్తామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని దీవించాలని ప్రజలను కోరారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం

ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో బొత్స సత్యనారాయణ మంత్రిగా ఉన్నప్పుడు ప్రాంతంలో తోటపల్లి కాలువ నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమా లు జరగాయన్నారు. నేడు కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంత్రి బొత్స చొరవతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వంలో చేయని, చూడని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చూస్తున్నామని అన్నారు. పాలకులమంతా ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటున్నామని. సీఎం జగన్, మంత్రి బొత్సను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డీసీసీబీ చైర్మన్ వి.వెంకటచిన్నరామునాయుడు, ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ, ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, నాయకులు బెల్లాన త్రినాథ్, పలు పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీవర్గీకరణ కోసం కలిసి పోరాడదాం..



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గజపతినగరం: ఎస్సీ వర్గీకరణ విషయంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మాదిగ, రెల్లి, ఉప కులాలు కలిసి పోరాటం చేయాలని ఉమ్మడి విజయనగరం జిల్లా ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) అధ్యక్షుడు భోగిశ్రీను మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చంటి మాదిగ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ, రెల్లి, ఉప కులాల హక్కుల కోసం పోరాటం చేసేందుకు ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. నియోజకవర్గ,మండల, గ్రామస్థాయిలో కమిటీలు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొందూరు రామారావు మాదిగ, జిల్లా ప్రధాన ప్రచార కార్యదర్శి గర్భాపు నరేష్ మాదిగ, ఏడు నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు చంటి, సురేంద్ర, కృష్ణ, ఈశ్వరరావు, రాము, 12 మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

జనవరి 2 నుంచి పశువులకు టీకాలు

గంట్యాడ: గ్రామాల్లో పశువులకు జనవరి 2వ తేదీ నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని పశుసంవర్ధక శాఖ ఏడీ రెడ్డి కృష్ణ పశు వైద్యులు, పారావెట్స్‌కు సూచించారు. స్థానిక పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో పశు వైద్యులు, పారావెట్స్‌తో గురువారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంపై ప్రచారం చేయాలని సూచించారు. సంచార పశు వైద్యశాల సేవలపై పాడిరైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశువైద్యశాలల్లో వైద్యులు, పారావెట్స్ నిర్దేశించిన పనివేళల్లో అందుబాటులో ఉండాలన్నారు. జామి పశు వైద్యాధికారి ఏ. అప్పలనాయుడు, బోనంగి వైద్యురాలు సంధ్య, అలమండ వైద్యుడు నరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.